నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శుక్రవారం | 25 జులై 2025





# ప్రతి కుటుంబానికి భరోసా

-వీరబల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న చమర్తి

-సంక్షేమ పథకాల పై ప్రజలకు వివరణ



**వీరబల్లి,మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం వీరబల్లి మండలంలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించిందనీ, ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేవలం ప్రభుత్వ మిగతా 2లో





# తాళ్లపాక చెరువులో శివలింగం

## పరమేశ్వరుని ప్రతిరూపం

◆ ఇటీవల వెలుగులోకి వచ్చిన శివలింగంపై బ్రహ్మ సూత్రం

◆ అభిషేక సమయంలో మరకత లింగాన్ని తలపిస్తోందంటున్న అర్చకుడు

◆ వెలుగులోకి వస్తున్న తాళ్లపాక ప్రాచీన ప్రాభవం

◆ అన్నమయ్య జన్మస్థలానికి వేల ఏళ్ల చరిత్ర

**రాజంపేట,మేజర్ న్యూస్:**
పదకవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలంగా ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన తాళ్ళపాక గ్రామం అన్నమయ్యకు ముందు నుంచే అపారమైన ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యతను కలిగి ఉందని బలమైన ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల గ్రామంలోని ప్రాచీన చెరువులో లభించిన బ్రహ్మసూత్రంతో కూడిన శివలింగం ఈ వాదనకు తిరుగులేని సాక్ష్యంగా నిలుస్తోంది.

**బ్రహ్మసూత్రం అంటే పరమేశ్వరుని ప్రతిరూపం**

బ్రహ్మ సూత్రం ఉన్న శివలింగానికి ఎంత ప్రాధాన్యత అంటే భారతదేశం మొత్తమ్మీద అలాంటి వాటిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చని ఆధ్యాత్మికవేత్తల అభిప్రాయం. వాటిలో కూడా పానవట్టం(యోని పీఠం) లేకుండా ఉండేవి అత్యంత అరుదు. సాధారణంగా శివలింగాలకు పానవట్టం ఉంటుంది. అయితే తాళ్లపాకలో లభించిన ఈ అరుదైన శివలింగానికి పానవట్టం లేకపోవడం, దానిపై స్పష్టంగా కనిపించే బ్రహ్మ సూత్రం చూస్తే ఇది ఒక విశేషమైన స్వయంభూ లింగమైనా అయి ఉండాలి లేదా శివుని ఆజ్ఞతో బ్రహ్మజ్ఞానం కలిగిన మహర్షులైనా ఏర్పాటు చేసి ఉండాలి. పురావస్తు నిపుణులు, ఆధ్యాత్మిక వేత్తలు కూడా బ్రహ్మసూత్రాలు కలిగిన లింగాలు అత్యంత ప్రాచీనమైనవని, దైవిక శక్తి కలిగినవని భావిస్తారు. ఇటువంటి శివ లింగాన్ని దర్శించుకోగలగడం సాక్షాత్ ఆ పరమేశ్వరుని దర్శనం చేసుకోవడమేనని, అది పూర్వ జన్మ సుకృతమని ఆధ్యాత్మిక వేత్తల అభిప్రాయం.

**గాయపడిన శివలింగం పూజార్హత కోల్పోతుందా?**

ఈ బ్రహ్మ సూత్రం ఉన్న శివలింగం ముష్కరుల దాడికి గురైన చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పైన పెచ్చు లేచి పోయింది. శివలింగం నలిగినట్లుగా చుట్టూ సన్నటి నెర్రెలు ఉన్నాయి. సాధారణంగా ఇలా దెబ్బతిన్న శివలింగం పూజలకు అర్హత కోల్పోతుంది. అయితే ఇది స్వయానా శివ స్వరూపంగా మిగతా 2లో



# రాజంపేట ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం

-అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తాం -ఇంటింటికి సుపరిపాలన ఫలాలు

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

2లో

# దళారుల మాయ.. రైతుల ఆందోళన

-సగానికి సగం రేటు తగ్గించిన వైనం,,

-ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించిన రైతులు,,,

-చోద్యం చూస్తున్న అధికారులు,,,

-బొప్పాయికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల వినతి

**చిట్వేలు, మేజర్ న్యూస్:** పంట పండించే వారి కంటే ఆ పంటను రైతు వద్ద కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే దళారుల పనే బాగుంది. దళారుల దెబ్బకు రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి రావడంతో గురువారం చిట్వేలు మండలంలోని రైతులు రోడ్డెక్కారు. వివరాల్లోకి వెళ్తే ఉద్యానవన పంటలకు కేంద్రంగా మారిన రైల్వే కోడూరు నియోజకవర్గం లో దళారుల దెబ్బకు రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఇలా దళారుల దెబ్బకు ఇబ్బందులు పడుతూ మండలంలోని రైతులు రోడ్డెక్కారు. వాహనాలను నిలుపుదల చేసి రాస్తారోకో నిర్వహించారు. అధికారులు వచ్చి సమదాయించడం తో ఆందోళన విరమించారు. సందర్భంగా రైతుల మాట్లాడుతూ దళారుల మోసాలకు రైతులు పంట పండించాలంటేనే ఇబ్బందిగా ఉందని, నిన్నటి వరకు బొప్పాయి రేటు 16 రూపాయలు ఉంటే నేడు ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేస్తామని చెప్పడం తో మాకు ఏమి మాట్లాడాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని, పక్క జిల్లాలలో 16 రూపాయల నుండి 18 రూపాయలకు బొప్పాయి కొంటుంటే ఇక్కడ మాత్రం దళారులు రైతులను కొంప కోల్లేరు చేసేలా ఎనిమిది రూపాయలు అని చెబుతూ నిలువునా దోపిడీ చేసేందుకు సిద్ధమయ్యారని, ప్రభుత్వం వారు ఈ దళారీలను అనుకుంటేనే రైతు బతికి బట్ట కడతారని వారు తెలియజేశారు. తాము మద్దతు ధర కోసం రోడ్ ఎక్కుతుంటే అధికారులు అడ్డుకుంటున్నారని, అయితే రైతులను దళారులు సిండికేట్ గా ఏర్పడి దోచుకు తింటుంటే అదే అధికారులు ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 జులై 2025



## ప్రతి కుటుంబానికి భరోసా



**(మొదటి పేజీ తరువాయి)**కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలియజేశారు. అంతకుముందు గ్రామస్తులు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు. మండల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పలు సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మయ్య, సర్పంచ్ నాగార్జున చారి, టిడిపి నాయకులు రాజనాయుడు, నాగభూషయ్య నాయుడు, రామ్మోహన్ రెడ్డి, నందకుమార్ నాయుడు, రాంప్రసాద్ నాయుడు, చంద్రబాబు నాయుడు, చలపతి, మాజీ సర్పంచ్ నేతి రమణ, రాజరాజు, దుర్గం ఆంజనేయులు, సుధాకర్, చాంద్ బాషా, ప్రసాద్ రాజు, నాగ సుబ్బమ్మ, మల్లీ, గుదే నాగార్జున, వెంకటేష్ నాయుడు, భాస్కర్ రాజు, నేతి రమేష్ బాబు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళారుల మాయ.. రైతుల ఆందోళన

**(మొదటి పేజీ తరువాయి)**తాము మద్దతు ధర కోరుతుంటే దళారులకు మద్దతుగా అధికారులు రైతులను నియంత్రించడం ఏమిటని వారు ప్రశ్నించారు. మద్దతు ధర లేకుంటే తాము ఆందోళన చేయక తప్పదని, దళారీ వ్యవస్థ వలన రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావాలని సిండికేట్ గా తయారై రేటు తగ్గిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి బొప్పాయి రైతుకు మద్దతు ధర ఇచ్చేలా చర్యలు తీసుకొని రైతును కాపాడాలని వారు కోరారు.



## రాజంపేట ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం



రాజంపేట,మేజర్ న్యూస్: రాజంపేట అభివృద్ధి లక్ష్యంగా కుటుంబ ప్రభుత్వం పనిచేస్తుందని, రాజంపేట లోని ప్రతి ఇంటికి సుపరిపాలన అందిస్తూ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట పట్టణ పరిధిలోని ఎనిమిదవ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెలల కూటమి ప్రభుత్వం అధికారం చేబడితే జులై ఒకటో తారీఖునే వృద్ధులు,వితంతువులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ,కాలేయం,తలసేమియా బాధితులకు 10,000 పూర్తి అంగవైకల్యం కలిగిన బాధితులకు 15,000 అందిస్తున్నామన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారని,గత వైకాపా పరిపాలనలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతను ఎదుర్కొన్నామని,కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో "సూపర్ -6" పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులందరికీ అందుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మంచి పనులను ప్రజల ముందు ఉంచుతూ,భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా మార్చి దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని చమర్తి జగన్ మోహన్ రాజు అభిప్రాయపడ్డారు. లి లిఈ కార్యక్రమంలో రాజంపేట టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సురేంద్ర, తేజల ఆనంద్, బాలాజీ, శ్రీనివాసులు నాయుడు, %+%.కిషోర్, కళాధర్, ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రసాద్, ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పీరు సాహెబ్, కరీముల్లా, రవి ప్రసాద్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# తాళ్లపాక చెరువులో శివలింగం

**(మొదటి పేజీ తరువాయి)**భావించే బ్రహ్మసూత్రం కలిగిన అతి ప్రాచీన శివలింగం కాబట్టి పూజార్హత కోల్పోదని వేద పండితులు చెబుతున్నారు. పైగా అభిషేక సమయంలో ఈ శివ లింగం మరకత లింగాన్ని తలపిస్తోందని శివాలయ అర్చకుడు భక్తవత్సలం చెబుతున్నారు. ఒకవేళ కొత్త శివలింగాన్ని ప్రతిష్ఠించాలని గ్రామస్తులు భావిస్తే ఈ బ్రహ్మ సూత్ర శివలింగాన్ని ఆలయ ప్రాంగణంలో ఉంచి పూజలు చేస్తూ ఉండాలని సూచిస్తున్నారు.



**త్రిమూర్తులు మూర్తీభవించిన గ్రామం**

శివకేశవ సమారాధనతో (సిద్ధేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి. ఆలయాలు) శైవ, వైష్ణవ సంప్రదాయాల సమ్మేళనంగా వెలుగొందుతున్న తాళ్లపాకలో బ్రహ్మ సూత్రం ఉన్న శివలింగం వెలుగులోకి రావడంతో సృష్టికర్త అయిన బ్రహ్మకు కూడా ఇక్కడ ఆరాధన జరిగినట్లుగా భావించవచ్చు. ఇవన్నీ కూడా అన్నమయ్య జన్మించేనాటికే తాళ్లపాక ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా, ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లిందని స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి పవిత్రమైన, శక్తివంతమైన ప్రదేశంలో జన్మించడం అన్నమయ్య ఆధ్యాత్మిక ప్రస్థానానికి, ఆయన సంకీర్తనలకు మూలకారణమని పలువురు నమ్ముతున్నారు.

**తాళ్లపాక చారిత్రక పుట్టినిల్లు**

అన్నమయ్య కీర్తి ప్రతిష్టల వల్ల తాళ్లపాక కేవలం ఆయన జన్మస్థలంగానే గుర్తించబడుతోంది. అయితే, ప్రస్తుతం లభిస్తున్న పురావస్తు ఆధారాలు, ముఖ్యంగా ఈ అరుదైన శివలింగం, తాళ్ళపాకకు అన్నమయ్యకు ముందు నుంచే గొప్ప చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్నాయని చాటి చెబుతున్నాయి. అన్నమయ్య వంటి మహాకవి, సంకీర్తనాచార్యుడు ఇటువంటి పవిత్ర భూమిలో జన్మించడం యాదృచ్ఛికం కాదని, ఆ నేలకున్న ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనమని భక్తులు, పరిశోధకులు పేర్కొంటున్నారు. తాళ్ళపాక చరిత్రను మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, పురావస్తు శాఖ ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు, చరిత్రకారులు కోరుతున్నారు. ఈ శివలింగం యొక్క పూర్తి స్థాయి పురావస్తు విశ్లేషణ తాళ్లపాక ప్రాచీన వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఉంది.

**అభివృద్ధి పనులు చరిత్రను చెరిపేయకూడదు**

చెరువులో శివలింగం వెలుగులోకి వచ్చిందని సంతోషపడి అక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడితే అత్యంత ప్రాచీనమైన చరిత్ర మరుగున పడిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల ఆ ప్రాంతంలో పురావస్తు శాఖ తవ్వకాలు చేపట్టేలా చేయగలిగితే తాళ్లపాక చారిత్రక నేపథ్యం వెలుగులోకి వస్తుంది. అప్పుడు భారతదేశం దృష్టి మొత్తం తాళ్లపాకపై ఫోకస్ అయ్యే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఆ తర్వాత అభివృద్ధి వద్దన్నా వెంటపడుతుంది. పురావస్తు అధికారులను రప్పించడం, తవ్వకాలకు ఒప్పించడం టీటీడీ అధికారులను ఒప్పించి 16 రకాల పనులకు నిధులు మంజూరు చేయించుకోవడం కన్నా సులువైన పనే! ఎందుకంటే పురావస్తు శాఖ వాళ్లు ఇలాంటి వాటిపై అత్యంత శ్రద్ధ కలిగి ఉంటారు. గ్రామస్తులు ఆలయ నిర్మాణంపై దృష్టి సారించడం కన్నా పూజాకార్యక్రమాలకు అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుని, పురావస్తు శాఖ అధికారుల పరిశోధనలపై దృష్టి సారించడం మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**SURNAME CHANGE**

Door NO : 17-561-11 P N V R Street, Madanapalle, Annamayya Dist

L AVINA SADEPPA D/O J.K.FRANCIS

My Name Previously S.LAVINA in SSC and Intermediate certificates now changed as L AVINASADEPPA

# ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



తహసిల్దార్ మహబూబ్ చాంద్

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లె మండలం పరిధిలోని సొంఠంవారిపల్లి గ్రామపంచాయతీ గడ్డమీద పల్లెలోని ప్రభుత్వ భూమిని అదే ఊరికి చెందిన పోలినేని నాగేశ్వరమ్మ,ఐరెడ్డి నాగయ్య, వంశీలు మరి కొంతమంది కలిసి దౌర్జన్యంగా రాళు తోలి ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు,ఈ విషయంపై అనేకమార్లు రెవెన్యూ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని చివరకు తాసిల్దార్ మెహబూబ్ చాంద్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వమే కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు,గ్రామ రెవెన్యూ అధికారి వెంకటరమణకు ప్రభుత్వములో ఆక్రమంలో జరగకుండా చూడాలన్నారు. తోలిన రాళ్లను తీసివేయాలని సూచించారు,గ్రామ రెవెన్యూ అధికారి,సర్వేర్ సర్వే చేయగా ఆ స్థలం పూర్తిగా చెరువుకుంటకు సంబంధించిన 904 సర్వేనెంబర్ గుండ్లపల్లి గ్రామం పరిధిలోని కుంటకు సంబంధించిన స్థలంగా తేలడంతో అందులోని రాళ్ళను వీఆర్వో ఇది ప్రభుత్వ స్థలం ఇందులో ఎవరు రాళ్లు తోలడం కానీ,ఆక్రమించడం కానీ చేయకూడదని తెలిపారు. ఈ రాళ్ళను వెంటనే తీసేయాలని చెప్పారు. అప్పటికి రాళ్లను తొలగించక పోవడంతో గ్రామస్తులు ఆవేదన వెక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు చెప్పి చేతులు దులుపుకోవడం ఏంటని పలువురు విమర్శించుకోవడం గమనార్హం. ఈ విషయంపై సొంఠంవారిపల్లి వీఆర్వో వెంకటరమణ వివరణ కోరగా ప్రభుత్వ చెరువు భూమిలో రాళ్లు తోలిన రాళ్లను తీసేయాలని చెప్పామని అయితే వారు అందుబాటులో లేరు బెంగళూరులో ఉంటున్నారని సమాధానం ఇచ్చారు.

# ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు,సిబ్బంది సేవలందించాలి

మార్గదర్శలను, బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, మార్గదర్శులను, బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేదరికం లేని సమాజం-పి-4 కార్యక్రమం, ఐ విఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితరఅంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌నుండిజిల్లాకలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి లేకుండా చూడాలని, ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై సమీక్షిస్తూ ఇసుక లభ్యత, విద్యుత్ అన్నివేళలా అందించడం, విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యలు లేకపోవడం, వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పి4( బంగారు కుటుంబం) సర్వేపై అవగాహన సదస్సు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండల పరిషత్‌కార్యాలయంలో పి4(బంగారుకుటుంబం)సర్వేపై బుధవారం నాడు పంచాయతీ కార్య దర్శులకు అవగాహనసదస్సునిర్వహించారు. సచి వాలయ సిబ్బంది ద్వారా ఈ అవగాహన సదస్సులో ఇల్లు, కరెంట్ మీటరు,బ్యాంక్ అకౌంట్ ఇవన్నీ లేనివారు మాత్రమే పి4(బంగారుకుటుంబం)కుఅర్హులని ఎంపీడీవో జెట్టి సుజాత తెలిపారు. పి4(బంగారుకుటుంబం)సర్వేసచివాలయసిబ్బందిమండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వివరాలు తెలుసుకునిపూర్తి ఆధారాలతో సేకరించి సచివాలయాలకుఅందజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం పేరిట మరణ మృదంగం

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలో సంపాదనే లక్ష్యంగా పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యం అని మాలమహానాడు కార్యాలయం గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కు మార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం వికటించి రోగులు ప్రాణాలు పోగొట్టుకోవడం అస్వస్థతకు గురికావడం వంటి వరుస సంఘటనలతో సంపాదనే లక్ష్యంగా ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణ ఉండడం సిగ్గుచేటని గతంలో మాలమహానాడు పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు మాత్రం శూన్యం ఏదైనా సంఘటన జరిగితే తుతూ మంత్రంగా విచారణ బృందం రావడం నామ మాత్రపు విచారణ చేయడం నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పడం వారి దినచర్యలో భాగం మాత్రమే గతంలో ఓ ప్రముఖ చిన్న పిల్లల ఆసుపత్రి నందు 6 సంవత్సరాల చిన్నారి వైద్యం వికటించి అస్వస్థకు గురి కావడంతో ఓ ప్రముఖ ప్రభుత్వ వైద్యులు కొంతమంది పెద్ద మనుషుల ద్వారా వారి కుటుంబ సభ్యులతో సెటిల్మెంట్ చేసి ముడుపులు చెల్లించుకుని చేతులు దులుపుకున్న సంఘటన మరువకముందే ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి నందు శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి చెందిన సంఘటన ఇటీవల మరొక ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స అనంతరం గుండెపోటుతో చనిపోయాడని 3 లక్షల 50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్న వైద్య బృందం ఇలా వరుస సంఘటనలతో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు మధ్యవర్తిత్వం ద్వారా ముడుపులు చెల్లించుకుని సంపాదనే లక్ష్యంగా ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణ ఉండడం దురదృష్టకరమని ఆగ్రహించారు ప్రవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు తమదైన చేతివాట ప్రదర్శిస్తూ వైద్య ఆరోగ్యశాఖ



అధికారులకు ముడుపులు చెల్లించడం ద్వారా పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం ప్రజలకు ప్రాణశంకటంగా మారుతున్న నేపథ్యంలో ప్రవేట్ ఆసుపత్రుల నిర్వాహకులపై వారికి సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులపై మాల మహానాడు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# రాంప్రసాద్ రెడ్డి మంత్రి పదవి పదిలం



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి మంత్రి పదవి పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు, ఉదంతాలు ప్రజలు నమ్మరని మంత్రి పదవికి ఎటువంటి డోకా లేదని సంబేపల్లి సింగిల్ విండో సభ్యుడు కునాసి సుబ్బరాజు యాదవ్ ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రి పదవికి ఎటువంటి డోకా లేదని తెలిపారు. గిట్టని వారు అక్కస్సుతో ఆయనపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నట్లు తెలిపారు. చురుకైన నాయకుడు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిలో నిరంతరం పోరాటం చేస్తున్న యువ నాయకుడు అని రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో గ్రామాలలో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తూ సిమెంట్ రోడ్లు గుంతలు లేని తారు రోడ్లు మంజూరు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ప్రజా సంక్షేమంకోసంపరితపించే నాయకుడు మండిపల్లె అని తెలిపారు. రాబోయే రోజుల్లోమంత్రిహోదాలో రాయచోటి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిని చేపట్టేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు .సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ఉదంతాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజలలో అభద్రతాభావాన్ని కలిగిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నఅరాచకశక్తులనుగుర్తించి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- అధికారులకు సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశించారు. గురువారం బి.కొత్తకోట తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మండలంలోని విఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేయాల న్నారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక అర్జీలు రైతులు,ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అభివృద్ధి పనులను వాయిదా వేయకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబాజాన్,ఆర్.ఐ వీరాంజనేయులు,భూసర్వే డిటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## లవిడి సిద్ధేశ్వర రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుఅర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు:మధ్యాహ్నం అంకమ్మ నగర్ నందు వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు లవిడి సిద్దేశ్వర రాజు పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళ్లుఅర్పించి వారి కుటుంబసభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నియోజకవర్గ ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుఈకార్యక్రమంలోవైస్ఎంపీపీరామిరెడ్డి ధ్వజా రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులుఅన్వర్ బాషా, సర్పంచ్ గంగరాజు,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, నందాబాల,రత్తయ్య,ఎంపీటీసీబండారు మల్లికార్జున,సుధా పాల్గొన్నారు.



# చిన్న పిల్లల తప్పిదంతోనే బుద్ధుని తల విరిగింది

### సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలో గల నల్లగుట్ట పైన ఉన్న గౌతమ బుద్ధుని తల చిన్న పిల్లల తప్పిదం తోనే విరిగిందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె డిఎస్పి మహేంద్ర పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా, మదనపల్లె 1 టౌన్, మదనపల్లె 2 టౌన్ అధికారులు, సిబ్బంది రెండు గ్రూపులుగా ఏర్పడి ముమ్మరంగా దర్యాప్తు కొనసాగించగా అసలైన నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. మదనపల్లె పట్టణానికి చెందిన అల్తాఫ్ కుమారుడు, ఖాజపీర్ కుమారుడు ఇద్దరు కలసి యోగాంద్ర జరిగిన రోజు చేపలు పట్టడానికి చిప్పిలి కుంట వద్దకు సైకిళ్ళలో వెళ్లారని తెలిపారు. హంద్రీనీవా కాలువ సమీపంలో సదరు అబ్బాయిలు చేపలు పట్టి అనంతరం నల్లగుట్టపైన గల గౌతమబుద్ధుని విగ్రహం దగ్గరకు వెళ్లారని తెలిపారు. అక్కడ కొంత సేపు కూర్చొని ఆ తరువాత సైకిళ్ళలో బుద్ధుని పెద్ద విగ్రహం ముందర గల స్టేజ్ పైన సైకిళ్ళలో రౌండ్లు వేసి ఆ తరువాత కొంతసేపు అక్కడే కూర్చొన్నారు. అనంతరం దగ్గరలో గల ఇంకొక చిన్న బుద్ధుని విగ్రహాన్ని గమనించి ఇద్దరూ అక్కడికి వెళ్లి సదరు విగ్రహం ఏర్పాటు చేసి ఉన్న దిమ్మెపైకి ఎక్కి ఇద్దరు కలసి విగ్రహం క్రింద ఉన్న రంధ్రంలో డబ్బులు ఉంటాయనే ఆలోచనతో ఇద్దరు కలసి సదరు దిమ్మె పైన వున్న బుద్ధుని విగ్రహాన్ని ప్రక్కకు జరిపే క్రమంలో సదరు విగ్రహం దిమ్మెపై నుండి క్రింద ఉన్న పెద్ద రాయిపైన పడిపోయినట్లు తెలిపారు. వారు ఇద్దరు విగ్రహం వద్ద డబ్బులకోసం వెతికి నట్లు అక్కడ డబ్బులు లేకపోగా విగ్రహం తో ఆడు కుంటూ ఉండగా విగ్రహం తల విరిగింద న్నారు. అనంతరం ఇద్దరు అబ్బాయిలు వారి సైకిళ్ళలో ఇళ్ళకువచ్చి నల్లగుట్టపైన బుద్ధుని విగ్రహం దిమ్మెపై నుండిక్రిందపడిపోయినవిషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారన్నారు. ఈ విషయం బయటికి తెలిస్తే పిల్లల భవిస్యత్తు కు ఇబ్బంది వస్తుందేమో అని బయపడి పిల్లలతల్లిదండ్రులుకొద్దిరోజులుమౌనంగా వున్నార న్నారు. ప్రతిరోజు వార్తా పత్రికలలో బుద్ధుని విగ్రహంగురించివార్తలురావడంతో భయపడి తల్లిదండ్రులు బుధవారం నాడు పోలీస్లను కలిసి తమ పిల్లలు తెలిసో తెలియక బుద్ధుని విగ్రహా విషయంలో తప్పు చేసినట్లు పిల్లలని క్షమించమని కోరునట్లుతెలిపారు. దర్యాప్తు అధికారులకు రాబడిన సమాచారంపై సదరు ఇద్దరు పిల్లలను మరియు వారి తల్లిదండ్రులను విచారించగా పై విషయాలు తెలిసినవనిఎస్పితెలిపారు. ఈ సందర్భంగా బుద్ధుని విగ్రహ విషయంలో పిల్లలు తెలిసి తెలియకో తప్పు చేశారనివారిభవిష్యత్తుదృష్ట్యామాపిల్లలని క్షమించాలని మీడియా సమావేశంలో తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పి (పరిపాలన )వెంకటాద్రి,మదనపల్లిడిఎస్పిమహేంద్ర మదనపల్లి తాలుకా సి.ఐ, కళా వెంకటరమణ, ఎస్.ఐలు ఎస్. అన్వర్ భాష , ఎస్. రహిముల్లా పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అంతా మంచే జరగాలి

### – వైఎస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు గురువారం కన్నుల పండుగలా జరిగాయి. ఈ జయంతి కార్యక్రమానికి మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజర య్యారు. సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని,మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి కుటుంబాలకు మంచిజరగాలని ఆయన చౌడేశ్వరి అమ్మ వారిని వేడుకు న్నారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం, కులదేవత చౌడేశ్వరీ అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయ కమిటీ,స్థానిక వైసిపి నాయకుల ఆహ్వానం మేరకు నిస్సార్ అహమ్మద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొని,తీర్థప్రసా దాలు స్వీకరిం చారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదాతలను అభినందిం చారు. అనంతరం అన్న దాన కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సంద ర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె ప్రజల ఆరాధ్యదైవం చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అని,ఈ ఏడాది ఎంతో బ్రహ్మాండంగా అమ్మవారి జయంతిని ఆలయ కమిటీ నిర్వహించారని కితా బు నిచ్చారు. అమ్మవారిని దర్శించు కోవడంఎంతోసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు శీలం రమేష్, దండురామాం జులు,అనంతమునిశేఖర్, కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, రామిశెట్టిశివయ్య, పాల్చంద్రశేఖర్, ఈశ్వర్నాయక్, కొత్తపల్లి మహేష్ బాబు,కో–ఆప్షన్ మెంబర్శారదరెడ్డి,పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు, చౌడేశ్వరి అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పరుగులు పెడుతున్న ఏపీ అభివృద్ధి

### – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – రామిరెడ్డిగారిపల్లెలో సుపరిపాలన తొలిఅడుగు





**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కూటమి పాలనలో ఏపీ అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం పొన్నీటిళ్యం గ్రామపంచాయతీ ,రామిరెడ్డిగారిపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలసి ప్రజలు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఘనంగా స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలగురించివివరిస్తూకరపత్రాలు పంచిపెట్టారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటినిత్వరితగతినపరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలను కలుసు కోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం చేసిన మంచిని వివరించి,వారితో మమేకం కావడం సమస్యలు,అవసరాలు తెలుసు కొవడం జరిగింద న్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో కృషి చేయడం జరుగుతోంద న్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంటే పోలవరంప్రాజెక్టుపనులుపరుగులు పెడుతున్నాయన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలుచేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంనాయకులుజేసిబివేణు,బీదం గురునాథ్ యాదవ్,చెంద్రాయుడు, జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి,జెసిబి మధు,జీవి నాయుడు,ఎమ్మార్పీఎస్ వాసు,నయాజ్,బాలమాలి శేఖర్,కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా చెయ్యడమే లక్ష్యం



**పుల్లంపేట, మేజర్న్యూస్ :** పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామ పంచాయతీ నందు పి 4 గ్రామసభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పి4 కార్యక్రమాన్ని పేద కుటుంబాలనిబంగారుకుటుంబలుగాచేయాలనితలపెట్టిన ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది . గతంలోచేసిన సర్వేల భాగంగా 79 కుటుంబాలను గుర్తించడం జరిగింది. అందులో అర్హులైన బంగారు కుటుంబాలను 44 గుర్తించారు. అనర్హులను 35 తొలగించడం జరిగినది. ప్రభుత్వ మార్గదర్శలను గుర్తించి గ్రామ ప్రజలనుమోటివేట్కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసన్నకుమార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి పిజయశ్రీ , తాసిల్దార్ పుల్లారెడ్డి 1, ఎలక్ట్రికల్ జేఈ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్ . సచివాల సిబ్బంది, కూటమి నాయకులు పసుపులేటి సుబ్బయ్య , డ్వాక్రా సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రేపు మండల సర్వసభ్య సమావేశం...



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో రేపు అనగా 26వతేదినజరుగుతుందని ఎంపీడీవోహరినారాయణవిలేకరులకు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని ప్రధాన సమస్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసా యం, నీటిపారుదల, హౌసింగ్, ఉపాధి హామీ, ఐకెపి, ఐసిడిఎస్ తోబాటుమండలంలోనిసమస్యలపరిష్కారానికిఅధికారులు,సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులుహాజరుకావాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

# వీర చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని పాత బస్టాండ్ ముందు వీర చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అమ్మవారి జయంతిసందర్భంగాపేదప్రజలకుఆకలితీర్చడంలోఅన్నదాన కార్యక్రమము ఎంతో ఉపయోగపడుతుందని అన్ని దానాల్లే కల్లా అన్నదానం గొప్పదని మనపూర్వీకులువిన్నవించారు ఆకలి గన్నవాడికి పట్టాడు అన్నం పెట్టడంలో ఉన్న తృప్తి ఆనందం మరి దీంట్లో నువ్వు ఉండదని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ పైన ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బిజెపి జిల్లా నాయకులు హిమగిరి యాదవ్ తోట నగేష్ పట్టణ ఉపాధ్యక్షులు పి మహేష్ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కే హరిప్రసాద్ వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం




**రాజంపేట,మేజర్ న్యూస్** : ఎంపీ పీవీ మిథున్ రెడ్డిపై ప్రభుత్వం మోపిన అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తూ, రాజంపేట ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షులు జంగం రెడ్డి కిషోర్ దాస్ మాట్లాడుతూ, "పెద్దిరెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కక్ష సాధింపు రాజకీయాలకు కూటమి ప్రభుత్వం దిగజారింది. మిథున్‌రెడ్డిప్రజలకుఅందుబాటులో ఉండే, సమస్య లను వినే, సహనంగా స్పందించే నాయకుడు. అలాంటి నేతను రాజకీయంగా ఎదుర్కోలేకే కుట్రా త్మకంగాఅక్రమకేసులుబనాయించి అరెస్టు చేశారు," అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే "ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే ధైర్యంలేకసంస్థలతో,విచారణల పేరుతో ప్రతిపక్షాలపైఅక్రమంగాకేసులుపెడుతున్నారు. ఈ విధంగా ప్రజల దృష్టిని మళ్లించాలనే కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. ఇది నికృష్టమైన నాటకంగా మిగిలిపోతుంది," అని మండిపడ్డారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, వ్యక్తిగత స్వార్థం కోసం ప్రభుత్వయంత్రాంగాన్ని ఉపయోగించి ప్రజాస్వా మ్యాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. 'లోకేష్ రెడ్ బుక్' రాజ్యాంగం ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు తరలిస్తున్నారు. ఈసంప్రదాయాన్ని రేపటి ప్రభుత్వాలు అనుసరిస్తే, ప్రజాస్వామ్యానికిఅర్థంమిగలదు," అని హెచ్చరించారు.రాష్ట్ర కార్యదర్శి షేక్ జుబేర్ మాట్లాడుతూ, "మిథున్ రెడ్డిని రాజ కీయంగా ఎదుర్కోలేకే ఈ అరెస్టు. ఇది పూర్తిగా అక్రమం. ప్రజాస్వామ్యంలో ఇలాంటిఅరెస్టులునిలబడవు.ఇప్పటికైనా ప్రభుత్వం తీరుతెన్నులు మార్చాలి. సమస్యల పరిష్కారానికి పాలకులు ముందుకు రావాలి," అని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, పట్టణ అధ్యక్షుడు బాలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, ఉపాధ్యక్షుడు సునీల్ రెడ్డి,మండలఇంచార్జ్ శివకుమార్ రాజు, యువజన విభాగ కార్యదర్శి భరత్ శింధా రెడ్డి, సోషల్ మీడియాఇంచార్జ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థకు ప్రతిష్ఠాత్మక సేవా ధార్మిక్ అవార్డు

– సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ హర్షం



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పట్టణంలోని అమ్మ చెరువు మిట్ట నందు గల ప్రముఖ సేవా సంస్థ వెలుగు సంస్థకు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక 19వ సేవా ధార్మిక్ అవార్డును హైదరాబాద్‌కు చెందిన లతా రాజా ఫౌండేషన్ ప్రకటించింది.దేశవ్యాప్తంగా నాలుగు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు ప్రదానం జరుగుతుంది.అవార్డు ప్రధానోత్సవం జులై 26వ తేదీ వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రం (ఏ/సీ) ఆడిటోరియంలో ఘనంగా జరుగనుంది.ఈ ఏడాది అవార్డుకు వెలుగు సంస్థ(మదనపల్లె)తోపాటు అక్షయ ట్రస్ట్ (చెన్నై) తమిళనాడు,పల్లవి (సోలాపూర్) మహారాష్ట్ర,అభయా ఫౌండేషన్ (ఇబ్రహింపట్నం) తెలంగాణలు ఎంపికయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఇతర రెండు సంస్థలు న్యూ ఆర్క్ మిషన్ ఆఫ్ ఇండియా (బెంగుళూరు) మరియు అన్నం సేవా ఫౌండేషన్ (ఖమ్మం) ప్రత్యేక గుర్తింపు పొందాయి.1997లో స్థాపించబడిన వెలుగు సంస్థ దివ్యాంగులకు,వృద్ధులకు సేవలందించడంలో అగ్రగామిగా నిలుస్తోంది.145 మందికిపైగా మానసిక,శారీరక మరియు శ్రావణ దోషాలున్న వ్యక్తులకు హెూంసర్వీస్ అందించడమే కాకుండా, 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు ప్రత్యేక వృద్ధాశ్రమాన్ని నడుపుతోంది.విద్య,వృత్తి శిక్షణ,వైద్య సహాయం,దినచర్యా సంరక్షణ,రెక్రియేషనల్ యాక్టివిటీస్,స్కాలర్‌షిప్‌లు,ఫుడ్,డ్రెస్సింగ్,మెడికల్ అవుట్‌రిచ్ వంటి అనేక సేవలను ఉచితంగా అందిస్తుంది.ఈ సందర్భంగా సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీలు మాట్లాడుతూ సేవా ధార్మిక్ అవార్డు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు.అవార్డుకు ఎంపికైన ప్రతి సంస్థకు రూ.లక్ష నగదు బహుమతి,శిలాఫలకం,ధ్రువీకరణ పత్రం మరియు సర్ప్రైజ్ గిఫ్ట్ లభిస్తుందన్నారు.ఇదే కాకుండా వెలుగు సంస్థ సేవలపై రూపొందించిన ప్రత్యేక వీడియోను కూడా కార్యక్రమంలో ప్రదర్శించనున్నారు.ఈ అవార్డు వేడుకకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక వేత్తలు,ఔత్సాహిక యువత పాల్గొననున్నారని తెలిపారు.ఇది కేవలం మాకు లభించిన గౌరవం కాదని,ఇది మదనపల్లె ప్రజల సేవా ప్రయాణానికి లభించిన గుర్తింపు.మేము మరింత సేవా విస్తరణతో ముందుకు సాగుతామని తెలిపారు.తమ సంస్థకు అవార్డు రావడానికి సహాయ,సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# ఇన్ స్పైర్ నామినేషన్లు సమర్పించేటట్లు విద్యార్థులను ప్రోత్సహించండి

– 3000 ప్రాజెక్టుల లక్ష్యంతో అన్నమయ్యను అగ్రస్థానంలో నిలపండి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు ఇన్ స్పైర్ నామినేషన్లు సమర్పించేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రధానోపాధ్యా యులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఇన్ స్పైర్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ స్పైర్ మనాక్ అనునది భారత ప్రభుత్వ సైన్స్ మరియు టెక్నాలజీ విభాగం యొక్క ప్రధాన కార్యక్రమం అని అన్నారు. 6 నుండి 12 తరగతులు చదువుతున్న విద్యార్థులను సైన్స్ మరియు ఆవిష్కరణల వైపు ప్రేరేపించడమే లక్ష్యంగా ఇన్ స్పైర్ అవార్డులు అందించబడుతున్నా యని తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యపు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా నామినేషన్లు సమర్పించేటట్లు జిల్లా విద్యా యంత్రాంగమంతా చొరవ చూపాలన్నారు. నామినేషన్లను సమర్పిం చడానికి సెప్టెంబర్ 15 లోపు ప్రతి పాఠశాల నుండి నామినేషన్లు సమర్పించాలన్నారు. సమాజం ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలకు పరిష్కారం చూపే, విద్యార్థుల ఆలోచనల నుండి పుట్టుకొచ్చిన ఆవిష్కరణలను నామినేషన్లుగాసమర్పించాలనిసూచించారు. అత్యుత్తమ నామినేషన్లు సమర్పించిన ఒక్కొక్క విద్యార్థి కి రూ.10,000 నగదు బహుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని 3000 నామినేషన్లు సమర్పించడమే లక్ష్యంగా విద్యార్థులను ప్రేరేపించి అన్నమయ్య జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆయన ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఆప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవి శంకర్ రెడ్డి, సైన్స్ సిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజలకు వరం

– 11 మంది లబ్ధిదారులకు రూ.12 లక్షలు పంపిణీ

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లి పట్టణం మండల ంలోని నక్కల దిన్నె,ప్రశాంత్ నగర్,కోళ్లబైలు వెంకటేశ్వరపురం,వైయస్సార్ జగన్ కాలనీ,అమ్మచెరువు మిట్ట,బికేపల్లి,టిడ్కో అపార్ట్మెంట్లు,ఎస్టేట్ పద్మావతి నగర్,రెడ్డెప్ప నాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో 11 మంది లబ్ధిదారులకు దాదాపు 12 లక్షల రూపాయలు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మదనపల్లిశాసన సభ్యులు ఏం.షాజహాన్ బాషా గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆదు కోవాలనే ఆలోచనతో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతోందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీటవేయడంతోపాటుఅన్నివర్గాలప్రజలనుఅదుకోవడమే లక్ష్యంగా ముందుకుసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ మైనార్టీ నాయకులుబోనాసిజాన్‌బాబు,తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాజబోయిన రమేష్



**నందలూరు మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నందలూరు మండల అధ్యక్షుడుగా రాజబోయిన రమేష్ ను నియమిస్తున్నట్లు రాజంపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూల భాస్కర్ తెలిపారు. నందలూరు మండలం పాటూరు పంచాయతీలోని ఎర్రి పాపాయి పల్లికిచెందినరమేష్ పార్టీకి ఎంతో విశ్వాసంతోనిరంతరం పనిచేస్తానని నమ్మకంతో పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించినట్లు పూల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలాధ్యక్షుడుగా నియమించిన్నందుకు పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తానని తెలియజేశారు. మండలంలో సమస్యలపై నిరంతరం ప్రజా సమస్యలపై పార్టీ పిలుపు మేరకుపోరాటం చేస్తానని,నాకు పదవి ఇవ్వడానికి సహకరించినటువంటి రాజంపేటనియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ కిజిల్లాఅధ్యక్షుడుగాజులుభాస్కర్‌కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

# ఈనెల 31న ఆదిత్య కళాశాలలో జాబ్ మేళా

– ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్,ఆదిత్య డిగ్రీ కళాశాల నందు ఏపిస్టేట్‌స్కిల్స్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ నెల 31వ తేదీ (గురువారం) జాబ్ మేళా నిర్వహి స్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మరియు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ జాబ్ మేళాలో సన్ బిజ్,ఇన్స్టా కార్ట్,రామోండ్స్,శ్రీరామ్ చిట్స్ లైఫ్ ఇన్సూరెన్స్,ఆద్య హెచ్.ఆర్ సొల్యూషన్స్, సీఎంఎస్,రాజసన్,ముకుంద ఫుడ్స్,జంబో టైల్ ,ఎఫ్.సీ.ఐ అపోలో,టాటా ఎలక్ట్రానిక్స్,పేటియం,యంగ్ ఇండియా, అమెజాన్,ముత్తూట్ ఫైనాన్స్,స్విగ్గి, హెచ్.డి.బీ బ్యాంకు మొదలగు కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు.పదవ తరగతి,ఇంటర్, ఐటీఐ,డిప్లొమా, ఫార్మసీ,డిగ్రీ చదివిన విద్యార్థులు ఆధార్, రెస్యూమ్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు తీసుకొని ఈ జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు.ఈ అవకాశాన్ని నియోజ కవర్గంలోని నిరుద్యోగులు అందరూ సద్వినియోగంచేసుకోవాలనికోరారు. రిజిస్ట్రేషన్ కొరకు : 9966655167, 83283471308978188876అనేమొబైల్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న సిద్ధవటం పెన్నమ్మ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం సిద్ధవటం పెన్నానదిలో ఎగువనకురిసినవర్షాలకుఇటీవలపెన్నా నదికి భారీగా వరద నీరు రావడంతో పెన్నానదినిండుగా ప్రవహిస్తుంది గురువారం ఉదయం పరవళ్ళు తొక్కుతున్న సిద్ధవటంపెన్నానదిఇటీవల బీడులుగాఉన్నపెన్నానది జూలై నెలలోనే నీరు రావడంతో పెన్నానదిఆనుకొని ఉన్నపంటపొలాలరైతులుఆనందంవ్యక్తం చేశారు

## షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

- అభినందించిన కళాశాల యాజమాన్యం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు అదిత్య ఇంజనీరింగ్ కళాశాలలోకంప్యూటర్‌సైన్స్‌విభాగంలోనిరెండవ సంవత్సరం విద్యార్థి జి.ప్రశాంత్ అండర్-19 రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టీంకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డా.ఎస్.రామలింగారెడ్డి తెలిపారు.తమ విద్యార్థి ఈ ఘనత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి మరియు ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డిలు అభినందించారు.ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.క్రీడారంగంలో ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నందుకు గర్వంగా ఉందని డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వి.వి.ఎన్ భాస్కర్ మరియు ఫిజికల్ డైరెక్టర్స్ బి.మోసెస్ ప్రవీణ్,ఎస్.జబీవుల్లా మరియు ఆర్.సురేంద్ర బాబులు వెల్లడించారు. కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతోపాటు క్రీడలలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో రాణిస్తుండడం అభినందనీయమని కొనియాడారు.

## సిండికేట్‌ను అరికట్టి బొప్పాయి రైతులను ఆదుకోవాలి

వ్యవసాయ సంఘం కార్యదర్శి జయరామయ్య

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లిమండలంవైకోట ప్రాంతంలో గురువారం సచివాలయం దగ్గర బొప్పాయి రైతుల ఆందోళన బొప్పాయి వ్యాపారస్తులు సిండికేట్ ఏర్పడి రైతులను నిండా దోచేస్తున్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే రైతులకు భారీగా అప్పులలో కురుకుపోవడం కాయమని వ్యవసాయ సంఘం కార్యదర్శి జయరామయ్య తెలిపారు. బొప్పాయి రేట్లు పెంచకపోతే రైతులందరిని కలుపుకొని రైల్వే కోడూరులో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం . ఇరవై రూపాయలు ఇస్తే గాని గిట్టుబాటు గాని రేట్లు పదికి పన్నెండు రూపాయలకి కుదిస్తూ రైతులకుపెనుమారంగా మారుతున్న ఈ తరుణంలో సిండికేట్ వ్యాపారస్తులు పైనచర్యలుతీసుకోవాలని,వారినుండిరైతులనుఆదుకోవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివకుమార్ వర్మ రాజు ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండలం అధ్యక్ష కార్యదర్శి ఎం రమణ కె వెంకటరమణ ,యర్రగుంట కోట రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు

- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు - మెగా రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరం - ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లి నందు వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ పర్యవేక్షణలో గురువారం పెద్దఎత్తున అన్నదానం,మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాలు కొనసాగాయి.శ్రీ చౌడేశ్వరి దేవి జయంతిని పురస్కరించుకొని పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.అదేవిధంగా అమ్మవారి ఊరేగింపు శోభాయమానంగా ఆలయ కమిటీ పర్యవేక్షణలో వైభవంగా జరిగిందని ఆలయ కమిటి అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు తెలిపారు.శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా చౌడేశ్వరి దేవి బాల త్రిపుర సుందరి అలంకారంలో దేదీప్యమానంగా దర్శన మిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కృపాకటాక్షానికి పాత్రులైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు జరిగాయి.ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి ఆలయం భక్తుల రాకతో కిక్కిరిసింది.మెగా రక్తదాన శిబిరంలో సుమారు 150 యూనిట్లు వరకు దాతలు రక్తదానం చేశారు.అదేవిధంగా డాక్టర్ నవీన్, డాక్టర్ రవి,డాక్టర్ మణికంఠల ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య సేవలతోపాటు ఉచితంగా మందులు అందజేశారు.అలాగే ఉచితంగా షుగర్,బిపి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిఏటా అనవాయితీగా నిర్వహించే శ్రీచౌడేశ్వరి జయంతి వేడుకలను ఆలయ కమిటి పర్యవేక్షణలో,అమ్మవారి భక్తులు, వాలంటీర్లు, పోలీసులు,నీరుగట్టువారి పల్లి ప్రజల సహకారంలో దిగ్విజయంగా నిర్వహించడంపైన హర్షం వ్యక్తం చేశారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, రక్తదానం,ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.అమ్మవారి జయంతి వేడుకలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా భక్తులకు,పుర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు పురప్రజలపైన భక్తులకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ పర్యవేక్షణలో జయంతి వేడుకలు నిర్వహించడం



ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఆలయ ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు మాట్లాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించిన అమ్మవారి జయంతి వేడుకలను విజయవంతం చేయడంలో అందరి సహాయ సహకారాలు ఉన్నాయ న్నారు.అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో మంచి వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గుండ్లపల్లియోగేశ్వర్‌బాబు,మోడెం సిద్దప్ప, రామిశెట్టి నీలకంఠ,భువనేశ్వరి సత్య,బండి నాగరాజు, ఉప్పు రామచంద్ర,రామిశెట్టి కృష్ణ (కమలామృత), ఉప్పు రామచంద్ర,గుడిటి చంద్రబాబు,లక్ష్మీ నారాయణ,లోకేష్,ప్రభాకర్,యూత్ కమిటీ ఉప్పు శ్రీనివాసులు,శంకరపునరసింహులు, జగదీష్, మోడెంశివకుమార్,శ్రీకాంత్,దొరస్వామి నాయుడు, తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు పునరుదణలో కూటమి ప్రభుత్వం దగా

- భవన నిర్మాణ కార్మిక సంఘం,ఏఐటీయూసీ ఆరోపణలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** సంక్షేమ బోర్డు పునరుదణలో కూటమి ప్రభుత్వం దగా చేస్తోందని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వేణుగోపాల్ రెడ్డిలు ఆరోపించారు.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం జులై 22వ తేదీన విజయవాడ అనుమానంపేట కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పి.సత్యనారాయణ బుజ్జి అధ్యక్షతన జరిగిందన్నారు.ఆ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమం బోర్డుపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా తక్షణమే మనం చేపట్టవలసిన ఉద్యమ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రసంఘంపిలుపు మేరకు అన్నమయ్య జిల్లాలోని అన్ని మండల,గ్రామస్థాయిలలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ సోమవారం జులై 28వ తేదీనఅన్నిమండల కేంద్రాలలోని తాహసిల్దార్ కార్యాలయాలలో మన సమస్యలనీ అర్జీలు ద్వారా సమర్పించాలని పిలుపునిచ్చారు.అలాగే జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల అందరి చేత పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టాలన్నారు.ఈ పోస్ట్ కార్డులుఒక్కొక్క కార్మికుడు రెండు కార్డులు చొప్పున తీసుకొని ఒకటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి,రెండవకార్డురాష్ట్రఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్ పోస్ట్ కార్డులు పంపికార్మికులసమస్యలను తెలియజేయాల న్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు జిల్లా వ్యాప్తంగాపాల్గొనివిజయవంతం చేయాలన్నారు.




## స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ను అమలు చేయాలని ఆటో,హమాలీ,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల సందర్భంగా కార్మికులకు,ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు.కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకీ ఎంటిఎస్ అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసేలోగా ఆప్కాస్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లాలో స్థానికంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాల్లోనే ఆటో ఇతర వాహనాలకు ఎఫ్ సి, చేయాలని లేని పక్షంలో రాయచోటి లోని జిల్లాలోని ఆర్టీఏ కార్యాలయాన్ని ఆటో,ఇతర వాహన డ్రైవర్లు,యజమానులతో ముట్టడి చేస్తామన్నారు.మదనపల్లి మునిసిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పిఎఫ్,ఈయస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని,డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగులో ఉన్న జీతాలు చెల్లించాలని,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి చిత్తూరు కార్యదర్శి ముబారక్,ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవ,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చలపతి నాయుడు,నర్సింహులు, చంద్ర,ఇంద్రాణి, మల్లికార్జున,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్,గంగులప్పలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

- 14 నెలల పాలనలో ఒక్క వర్గానికైనా మేలు జరిగిందా?
- ప్రజల సంక్షేమం, బాగోగులపై దృష్టి సారించాలి
- ప్రభుత్వ పథకాలు కనుమరుగయ్యాయి
- ప్రభుత్వాన్ని కోరిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలసంక్షేమాన్నికూటమిప్రభుత్వం విస్మరించిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారస్తులు అన్ని వర్గాల వారి బాగోగుల కోసం కృషిచేయడం లేదన్నారు. అధికారం లోకి వచ్చి 14 నెలలు పూర్తి అవుతున్నా ఎంత సేపూ రాజధాని నిర్మాణంతో అద్భుతాలు జరుగుతాయని భ్రమింపచేయడం, లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వచ్చాయంటూ అసత్య ప్రచారాలను అవే వాస్తవాలుగా కొన్ని పత్రికలలో కనిపించే విధంగా చేస్తున్నారన్నారే తప్పితే క్రింది స్థాయిలలో ఏఒక్క వర్గానికి, ఏ ఒక్కరికీ మేలు జరిగినట్లుగా కన్పించడం లేదన్నారు.ప్రజల స్థితిగతులను పూర్తిగా మరచిపోయి, లేనివి వున్నట్లుగా భ్రమింప చేసేందుకు లిక్కర్ స్కామ్ అనో, అక్రమ కేసులు పెడుతూ ప్రజల ఆలోచనలను దారిమళ్లించడం తప్పితే ప్రజలకు మేలు చేయడం కోసం దృష్టి సారించడం లేదన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో లేకుండా పోయిందన్నారు. పార్టీల పరంగా, వ్యక్తుల పరంగా పోలీసులకు ప్రభు త్వం ఆదేశాలిస్తూ ఏమర్జెన్సీ పాలనను తలపిస్తోందన్నారు. అంతకు ముందు 30 వేలమంది మహిళల గురించి మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు నోరు తెరవడం లేదన్నారు. రోజుకు అనేక సంఘటనలు జరుగుతున్నాయని, మహిళలనుదారుణాతి దారుణంగా అత్యాచారాలకు గురవుతున్నారని, ఏ ఒక్క కేసును ఛేదించలేకపోయారన్నారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి సంఘటన అతీగతీ లేదని, మొన్న సమాజం భయపడేవిధంగా గండికోట సంఘటన ఇలా చెప్పుకుంటేపోతేఎన్నోసంఘటనలు జరిగాయన్నారు. మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోతోందన్నారు.ఇందుపైపోలీసు అధికారులు ఆలోచనలు చేసే పరిస్థితులు లేకుండా ఉన్నాయన్నారు.

తల్లికి వందనం కాదు..తల్లికి వంచన.. ఎన్నికలు అయి పదిహేను మాసాలవుతున్నా ప్రమాణ స్వీకారం చేసి 14 నెలలు అవుతున్నా తల్లికి వందనాన్ని ఒక యేడాది ఎగ్గొట్టి, రెండవ ఏడాది ఇచ్చారని, అది కూడా అనేకమైన ఫిర్యాదులు ఉన్నాయని, కొంతమందికి పూర్తి మొత్తం డబ్బులు పడకుండా రూ 9వేలు, రూ 8500 జమలు మాత్రమే అయ్యాయని, మిగిలిన డబ్బులు పడలేదని, వేరిఫికేషన్ పేరుతో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గత విద్యాసంవత్సరంలో ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తయిన లక్షలాది మంది విద్యార్థులకు తల్లికి వందనం రాలేదని, ఆ విద్యార్థులు నష్టపోయారని, వారికి తల్లికి వందనం అందించాలన్నారు. ఇది తల్లికి వందనం అనడం కన్నా, తల్లికి వంచన చేసారన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే ఇప్పుడు వాటినీ అభివృద్ధి చేయడం లేదన్నారు. మెగా డీఎస్సీ హామీ పూర్తి కాలేదన్నారు. ప్రజల కోసం గత 14 నెలల్లో ఏ ఒక్క నూతన ఇంటి నిర్మాణం జరగలేదని, ఎవ్వరికీ పైసా బిల్లు కూడా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో ఏ మూలనకూడా అభివృద్ధి అనే ఊసే లేదన్నారు.

వాగ్దానాలను వదిలేసిన ప్రభుత్వం : ఆడబిడ్డ నిధి పథకం ద్వారా నెలకు రూ 1500 అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని ఓ మంత్రి మాట్లాడడం చూస్తే మహిళలను ఆదుకోవాలని ఆలోచనలు ప్రభుత్వానికి రావడం లేదనేది స్పష్టమవుతోందన్నారు. 18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ 1500 ఇస్తామన్న హామీని పూర్తిగా వదిలేసినట్లుగా కనపడుతోంద న్నారు. బడుగు,బలహీన వర్గాలకు 50 ఏళ్లకు పెన్షన్ హామీని కానీ, అత్యంత ముఖ్యంగా రెండవ ఏడాది ఖరీఫ్ అయిపోతున్నా రైతు భరోసాపై దృష్టి పెట్టడం లేదన్నారు.ఇప్పటికే ఒకొక్క రైతుకూ రూ 20 వేలు చొప్పున ఈ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. అనేక రంగాలలోనూ పేదల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించింద న్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం 2019-2024 మధ్య జగన్ పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల ప్రజలను ఆదుకునే విషయంలో ఎక్కడా వెనకడుగు వేయలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని అనవసర విషయాలను ప్రక్కన పెట్టి ప్రజలకు అవసరమైన , సంక్షేమం, బాగోగులపైన దృష్టిపెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి విన్నవించారు.

పదవులు ప్రజల కోసమా? లేక సినిమా టికెట్ల అమ్మకాల కోసమా? బాధ్యతమైన ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి తన సొంత సినిమాకు ప్రభుత్వ యంత్రాంగం ద్వారా టికెట్ ధరలను నిర్దేశించుకుని సామాన్యులనుంచి వసూలు చేసుకుంటున్నారన్నారు. అదే ఆరుగాలం శ్రమించి పంటలు పండించుకునే రైతన్న గురించి ఏమాత్రం ఆలోచన చేయడం లేదన్నారు. మామిడి పంట పూర్తయిన తరువాత తూతూ మంత్రంగా జి ఓ ఇవ్వడం వల్ల రైతులకు ఏమాత్రం లాభం కలుగలేదన్నారు. ప్రజాప్రతినిధులు సినిమాలనుప్రమోషన్ చేసుకుంటూ, ఊరేగింపులు చేసుకుంటూ,ప్రభుత్వఅధికారులతో సినిమా టికెట్లను కూడా అమ్మాలని చూడడం ప్రజాస్వామ్య చరిత్రలో మచ్చగా మిగిలిపోతుందన్నారు.

# దేవాదాయ శాఖ ఆలయాల అర్చకులను ఉద్యోగులుగా గుర్తించాలి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ ఆలయాలలో గత ఏండ్ల తరబడి పనిచేస్తున్న అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కమిటీ సలహాదారులు బండా తృకూరు సుదర్శన్ శర్మ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ మండపంలో రైల్వే కోడూరు నియోజకవర్గ స్థాయి బ్రాహ్మణ అర్చక పురోహిత సమాఖ్య సమావేశం నిర్వహించారు. అర్చకులు పురోహితులు హాజరై ఈ సమావేశాన్ని ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన శర్మ మాట్లాడుతూ దేవాదాయ శాఖకు ఆదాయం తెచ్చిపెట్టే అర్చకులను తప్ప మిగిలిన వారిని ఉద్యోగులుగా గుర్తింపు ఉన్నప్పుడు అర్చకులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆలయాలకు దోపదీప నైవేద్యాలు తోపాటు ఆలయాల అర్చకులకు నెల నెల ఇరవై వేల రూపాయలుప్రభుత్వంమంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ కు ప్రభుత్వం వెయ్యి కోట్ల కేటాయించి పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రైవేట్ ఆలయాల అన్యాక్రాంతం రాకుండా ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని తేవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. ఇందులో రైల్వేకోడూరు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించగా ఇందులో అధ్యక్షులుగా రాయిపెద్ది సుబ్రహ్మణ్యం శర్మ, గౌరవ అధ్యక్షులు సుదర్శన్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా వై శివప్రసాద్ శర్మ, కోశాధికారిగా మండెం సుబ్రహ్మణ్యం శర్మ గౌరవ సలహాదారుగా వజ్జెల నరసయ్య, ఉపాధ్యక్షులుగా పిడతలచంద్రకళాధరశర్మ, చాపాటి సత్యనారాయణ శర్మ కార్య దర్శులుగా మహేష్ శర్మ ఆర్ సుబ్బారావు ప్రచార కార్యదర్శులుగా కాశీ విశ్వనాథ శర్మ, యశ్వంత్ శర్మ, నాగరాజు రావు శ్రీకాంత్ శర్మ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జాయింట్ ఎల్‌పిఎం సర్వే భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని నలుగుట్టపల్లి గ్రామంలో జాయింట్ ఎల్ పి ఎం లో వున్న భూములను గురువారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్ర పరిశీలించారు. మండలంలోని నల్లగుట్టపల్లి పల్లె గ్రామంలో సుమారు 413 ఎల్ పీఎంలు సర్వే నెంబర్లు జాయింట్ గా ఉన్న భూములను ఆయన రైతులతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడుతూ మీ భూములు పెద్దల కాలం నుంచి జాయింట్ గా ఉన్నాయని అందువల్ల ఎల్పీ నెంబర్లు మార్చుకోవాలని చెప్పగా దానికి రైతులు ఈ విధంగా సమాధానం ఇస్తూ సార్ పెద్దల ఆస్తులు అట్లే ఉన్నాయి కలిసి ఉంటే బాగుంటుందని మేము అనుకున్నామని చెప్పారు ఇప్పటికైనా మీరు సమస్యలు పడకుండా బాగ పరిష్కారాలు చేసుకొని జాయింట్ గా ఉన్న పట్టాలను పరిష్కరించుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు.జాయింట్ గా ఉన్న పట్టాలకు ఎల్పిఎం నెంబర్లు ఒకటి గాని వస్తుందని రెండు రావు అన్నారు.కనుక మీరు రైతులు అందరూ కలిసి మీ జాయింట్ గా ఉన్న భూములను మీరు బాగ పరిష్కారం చేసుకుంటే ఎల్ పి నెంబర్ ఒకటిగానే ఉంటుందన్నారు. సమస్యలు కూడా భూముల వద్ద ఎలాంటి గొడవలు రావని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్‌చైర్మన్‌రమేష్‌రెడ్డి తహశీల్దార్ వెంకటేశ్వర్లు మండల సర్వేయార్ వాసుదేవ రెడ్డి గ్రామ సర్వేమౌలానివిఆర్ఓకవితరైతులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే రెట్టింపు సంక్షేమ పాలన

## శనివారపు మోహన్ రెడ్డి - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా "సుపరిపాలనలో తొలి అడుగు" ఉత్సాహంగా కొనసాగుతుందని, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ జ్యోతి గ్రామంలో "తొలి అడుగు" కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు,అన్ని పథకాలు అందేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు.త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామన్నారు.ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో స్థానిక నాయకులు హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# సీనియర్స్,అండర్ 23 మహిళల క్రికెట్ ఎంపికలకు సెలక్షన్స్

**నందలూరు మేజర్ న్యూస్:** జులై నెల 27వ తేదీ ఆదివారం అండర్ 23 సీనియర్స్ మహిళల ఎంపికలు జరగనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్వైయస్సార్ డిస్టిక్ కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆసక్తిగలక్రీడాకారులుసెలక్షన్స్‌కొరకురావలసిందిగా కోరుచున్నాముఅనిఅన్నారు. సెలక్షన్ వచ్చు క్రీడాకారులు తమతోపాటు ఆధార్ కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్(ఫారం 5), పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఒరిజినల్ తో పాటు ఒక సెట్టు జిరాక్స్ సెట్ తీసుకొని రావాలని, అలాగే తమ కిట్ బ్యాగులుకూడాతీసుకురావాల్సిందిగాకోరుచున్నాముఅని తెలిపారు. ఆదివారం ఉదయం7:30గంటలకువైస్సారర్ఏసిఏస్టేడియంలనిర్వహించడం జరుగుతుంది అని ఇందులో సెప్టెంబర్ 1. 2002 తర్వాత జన్మించిన వారు అర్హులు.

# హరిత గ్రామమే లక్ష్యం

**నందలూరు మేజర్ న్యూస్:** వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇవాళ అరవపల్లి జిల్లా పరిషత్ మైదానము నందు వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ డైరెక్టర్ ఎస్.ఐ. మన్నెం. రామ మోహన్ సారధ్యంలో హరిత గ్రామ సాధన ప్రక్రియలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ. మన్నెం రామమోహన్ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచే క్రమంలో వృక్షో రక్షతి రక్షితః అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని హరిత గ్రామమే లక్ష్యంగా జిల్లా పరిషత్ మైదానం నందు మునుపు కూడా మొక్కలు నాటి సంరక్షించడం జరిగింది . అలాగే ఇవాళ కూడా మరిన్ని మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని పరిరక్షించడం కోసం అందరూ భాగస్వాములై కలిసి రావడం చాలా సంతోషం కలిగించిందని తెలియజేశారు. వర్షాకాలం మొదలైనందున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం కోసం ముందుకు రావాలని తద్వారా పచ్చదనం పెంపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు పి.హెచ్.సి. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తనికంటి వెంకటనారాయణ, మోడపోతుల రాము, గంధం గంగాధర్,గురు ప్రసాద్, మంటి మారయ్య,జంగం శెట్టి హరి, గంగనపల్లి శ్రీనివాసులు, జంగం శెట్టి చంద్ర, సుబ్బారెడ్డి,హేమంత్, సంతోష్, సురేంద్ర, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న లయన్స్ సభ్యులు

## పేద విద్యార్థికి మానవత్వంతో అండగా తహశీల్దార్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ఎంపికైన బంగారు కుటుంబాలను మానవత్వంతో ఆదుకుని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుద్దామని తాసిల్దార్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఎంపీడీవో థామస్ రాజా ఆధ్వర్యంలో జరిగిన పి ఫోర్ కార్యక్రమంలో తాసిల్దార్ తన అనుభవంలో ఓ డయాలసిస్ బాలికను ఆదుకొనే అవకాశం రావడం ఆత్మసంతృప్తి ఇచ్చినట్లు చెప్పారు. తంబళ్లపల్లె కార్యదర్శి శ్రీనివాసరావు ఎస్టి గురుకుల విద్యార్థుల బాధ్యత తీసుకోవడం హర్షనీయమని కరతాల ధ్వనుల మధ్య అభినందించారు. బంగారుకుటుంబాలకుఅండగా నిలవడానికి తాసిల్దార్, కార్యదర్శి స్పూర్తితో అధికారులు స్పందించాలని ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ వినోద్ కుమార్, ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో-తొలి అడుగు

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లె మండలం మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీలో గురువారం ఉదయం 7 గంటలకునుండి సుపరిపాలన తొలిఅడుగు లో భాగంగా సంక్షేమం,అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి,మండల తెలుగుదేశం ఐటీడీపీ అధ్యక్షులు ఎల్వి.రమణ. మాచిరెడ్డిగారిపల్లి బూత్ ఇంచార్జ్ మూడే. జయచంద్ర నాయక్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్టలో ఆధార్ సెంటర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

### త్వరలో ఏర్పాటు చేస్తాం అంటున్న మండల తహసిల్దార్ దామోదర్ రెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో మండలంలోని ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతుండడంతో ఈ సమస్యను సూర్య రిపోర్టర్ తాసిల్దార్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఈ విషయంపై సోమవారం చర్చించి త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. మాధవరం సచివాలయంలో ఒంటిమిట్ట పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సెంటర్లు ఉండేవని ప్రజలు ఇబ్బంది పడకుండా ఏదో ఒక సెంటర్లో ఆధార్ సమస్యలు తీర్చుకునేవారని ఇప్పుడు అదనపు ఖర్చులతో రెండుసార్లు మూడుసార్లు ఆధార్ పనిమీద వెళ్లవలసి వస్తున్నదనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలి



**రాజంపేట, మేజర్ న్యూస్:** అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని రాజంపేట పట్టణం ఏఎస్ఐ ప్రసాద్ వర్మ తెలిపారు. గురువారం రాజంపేట పోలీసుల ఆధ్వర్యంలో రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుం దన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఇంట్లో నుంచి ఫిర్యాదు చేయొచ్చని, మిస్సింగ్ కేసు ఫిర్యాదులు ఈ యాప్ నుంచే చేయవచ్చ న్నారు. రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు నియర్ బై షెల్టర్ బటన్ ప్రెస్ చేస్తే ఆయా ప్రాంతంలోని సురక్షిత హోమ్‌లు చూపిస్తాయని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు భారతి, ఉపాధ్యాయులు జనార్ధన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ యూనిట్లకు రుణాలు మంజూరు

### లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరి ఆర్థిక లావాదేవీలలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు ప్లేట్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. గురువారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జె ఎం ఎల్ బి సి బ్యాంకర్ల కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఈ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ గతంలో మదనపల్లెలో నిర్వహించేవారుమని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన తంబళ్లపల్లెలో తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి నియోజకవర్గంలోని బ్యాంకులు ఇచ్చిన రుణాలు, రికవరీల పై రివ్యూ జరుగుతుందన్నారు. వ్యవసాయనికి సంబంధించి పంటరుణాలు,వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, పశుసంవర్ధక శాఖ నుండి పాడి ఆవులు , గొర్రెలు, మేకలు, కోళ్ల ఫారాలు రుణాలు, ఐకెపి ద్వారా మహిళలకు పలు రకాల చేతివృత్తులు, వ్యాపార రంగాలు, పీఎం ఈజీపి ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇచ్చిన రుణాలు, బీమా సౌకర్యం,రుణాలచెల్లింపులపైఅవగాహన కల్పించారు. ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ రుణాలు, ముఖ్యంగా సూర్య ఘర్ పథకంలో సోలార్ యూనిట్లకు రుణాలు మంజూరుపై పలు సూచనలు




సలహాలు చేశారు. ఏవో రమణ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి విక్రం రెడ్డి, డి ఆర్ డి ఏ డిపిఎం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తమ శాఖల పరిధిలో పొందిన రుణాలు, చెల్లింపులు, భవిష్యత్ ప్రణాళిక గురించివివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో థామస్ రాజా, బ్యాంకు మేనేజర్లు ప్రవీణ్ కుమార్, మోహన్ కుమార్, శామ్యూల్, నియోజకవర్గంలోని బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఐకెపి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల వసతి గృహం ఆకస్మిక తనిఖీ



### సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీవో హరి నారాయణ

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాల వసతి గృహంను గురువారం మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పై అంతస్తులో ఉన్న గదులు, బాత్రూమ్‌లు మంచి పరిశుభ్రమైన స్థితిలో ఉన్నాయి క్రమం తప్పకుండా శుభ్రపరచడం జరుగుతోందని, విద్యార్థులకు తాగునీరు ఆర్వో ప్లాంట్ సమస్య పరిష్కరించబడిందని,ఇప్పుడు పని చేస్తోంది, శుభ్రమైన తాగునీటిని అందిస్తున్నారని,హాస్టల్ నిర్వహణ మంచిగా ఉందని,హాస్టల్ ప్రాంగణానికి సమీపంలో మూడు వీధి దీపాలు అవసరం ఉందని వాటిని కూడా అమరుస్తామని, విద్యార్థులకు భద్రత మరియు వెంటిలేషన్‌ను మెరుగుపరచడానికి మెష్ డోర్లు అవసరం ఉందని దాతల సహాయంతో10 రోజుల్లో పూర్తి చేయిస్తానని అన్నారు. వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉందని, హాస్టల్ ఆవరణంలో సంబంధిత వార్డు సిబ్బంది ప్రాంగణం చుట్టూ ఉన్న పొదలను తొలగించాలని సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో నీటి లీకేజీలు ఎక్కడ కనపడలేదని,మొత్తం100 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని,94 మంది విద్యార్థులు హాజరయ్యారని వారికి ఆహారం మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారని, ఆహారంలో ఎటువంటి తేడాలు లేవని, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఎంపీడీవో హరి నారాయణ సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్ కుమార్, ఏపీఓ నారాయణస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ కవిత, హాస్టల్ వార్డెన్ కవిత మరియు సిబ్బంది ఉన్నారు.



# పి4 పథకం చంద్రబాబు అపూర్వ సృష్టి... పోలిశెట్టి సురేంద్ర

**పీలేరు మేజర్‌న్యూస్ :** పి. 4 పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపూర్వ సృష్టి అని ఈ ఆలోచన ఆర్థిక రాజకీయ శాస్త్రవేత్తలకు రాలేదని పీలేరు నియోజకవర్గం టిడిపి ప్రచార కార్యదర్శి సీనియర్ నాయకుడు పోలిశెట్టి సురేంద్ర తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయ సమావేశ ఆవరణంలో గ్రామసభ జరిగింది. ఈ సభలో పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయుటకు బంగారు కుటుంబం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అని ఆయన తెలిపారు. పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి మండల ఈఓపిఆర్డి లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని సచివాలయాల సిబ్బంది దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని ఆర్థిక సామాజిక విద్య మొదలగు అంశాలపై సర్వే చేయాలని అలాగే ధనవంతులు భూస్వాములు ఉన్నత స్థాయి ఉద్యోగులు రాజకీయ నాయకులు ఎన్నారై లను గుర్తించి వారి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఐసిడిఎస్ పీలేరు పరిధి సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ ఈ పథకం పేదలకు ఒక వరం లాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




ఆర్థిక సమానత్వాన్ని కోరుతున్నారని ఈ పథకం ద్వారా పేదల కుటుంబాలలో ఆనందం వీరియానున్నదనిఅందరూ సంతోషపడుతున్నారని స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లక్ష్మణ్,రవితేజ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతి సందర్భంగా గురువారం చౌడేశ్వరి దేవి అమ్మవారు తోగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం. కొలిచేవారికి కొంగు బంగా రం, ఆషాడమాసం చివరి రోజైన అమావాస్యను పురస్కరించుకుని అమ్మవారికి పసుపు, కుంకుమలతో అర్చన చేసి,సుగంధ ద్రవ్యాలతో అవభ్రద స్నానం చేయించారు. పంచామృత అభిషేకం చేసి నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షతో చేనేత పట్టుచీరను అమ్మవారికి అలం కరించి షోడశోపచార పూజ,మహా నైవేద్యం, మహా మంగళహారతి, సువాసిని పూజచేసి పసుపు,కుంకుమ, పూలు, గాజులు,వస్త్ర తాంబూలాలు అమ్మవారికి అలంకరణలు చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు,ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. రాత్రి గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లవిడి సిద్దేశ్వర రాజు మృతికి నివాళులర్పించిన ఎన్నారై ఇంద్ర కుమార్ రాజు




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు స్థానిక అంకమ్మ నగర్‌లో నివాసం ఉంటున్న లవిడి సిద్దేశ్వర రాజు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులు ఆయనకు నివాళులర్పించడం జరిగింది. అంతేకాకుండా వివరాల్లోకెళ్తే రైల్వేకోడూరు స్థానిక అంకమ్మ నగర్ లో నివాసముంటున్న లవిడి సిద్దేశ్వర రాజు కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంతేకాకుండా ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఎన్నారై ఇంద్ర కుమార్ రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనుంటానంటూ భరోసా ఇచ్చిన ఇంద్ర కుమార్ రాజు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వారితోపాటు వారి కుటుంబ సభ్యులు లవిడి శంకర్ సాయిరాజు, పెద్ద కుమారుడు, చిన్న కుమారుడుతేజ కుమార్తె శిరీష మరియు బొమ్మరం సర్పంచ్ లవిడి గంగరాజు, గూడూరు యువరాజు, గూడూరు గౌరీ శంకర్ రాజు, గూడూరు సురేష్ రాజు, దాసం ప్రసాద్ రాజు మొదలగువారు ఘనంగా నివాళులర్పించడం జరిగినది

## లక్ష్మి నారాయణులకు ప్రీతి కరమైన శ్రావణ మాసం ప్రారంభం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** నేటి శుక్రవారం నుంచి లక్ష్మి నారాయణులకు ప్రీతికరమైన శ్రావణమాసం ప్రారంభం కానుందని పండితులు సూచించారు. ఈ మాసంలో పూజలు పత్రాలు ఆచరిస్తే చక్కటి విశేష ఫలితాలను అందుకోవచ్చని పండితులు సూచిస్తున్నారు. నేడు శుక్రవారం నుంచి మహిళలు సూర్యోదయం కంటే ముందు లేచి తల స్నానం చేసి ఇంటిని శుభ్రంగా చేసి ఇంటి ముందు ముగ్గులు వేసి లక్ష్మీదేవిని పూజించిన వారికి పండితులు మంచి జరుగుతుందని వారు తెలిపారు. ఈ శ్రావణ మాసంలో కొత్తగా పెళ్లయిన వారు వచ్చే అన్ని మంగళవారాల్లో మంగళ గౌరీ వ్రతం చేస్తే భోగభాగ్యాలు సిద్ధిస్తాయని పండితులు అంటున్నారు. కావున ఈ మాసం అన్ని శుక్రవారాల్లో లక్ష్మీదేవిని కొలిచి ఆమె కృపకు పాత్రులగుదరని, అందరిని దృష్టిలో ఉంచుకొని పండితులు అందరికీ తెలియజేస్తున్నారు.

# ఆంధ్రరత్న భవన్‌లో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి

### – హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత సింగం రామకృష్ణారెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్రరత్న భవన్ నందు గురువారం అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా మదనపల్లె నుండి పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే నీటి ప్రాజెక్టును ధవలేశ్వరం నిర్మించి ఇక్కడ రైతుల హృదయాల్లో అపర భగీరథుడుగా నిలిచిపోయారన్నారు. అనంతరం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకర రావు మాట్లాడుతూ భూమి, ఆకాశం ఉన్నంత వరకు కాటన్ మహానీయుడిని ఇక్కడ ప్రజలు మరచిపోలేరని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రైతు నాయ కులు సింగం రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలతో కలిసి ఇంత గొప్పకార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాటన్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరహరిశెట్టి, నరసింహారావు, కె.శివాజీ, తదితరులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ రైతు నాయకులు పాల్గొన్నారు.